21 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 54 , పేజీలు : 12 వెల:రూ.5/-
SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper




## వైభవంగా ఆషాడ మాసం బోనాల జాతర...

*అఖిల గాండ్ల తెలికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక శోభాయాత్ర లో అదేవిధంగా సంజయ్ నగర్ లో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్నా ఎమ్మెల్యే పాయల్ శంకర్*

- ఆకట్టుకున్న మహంకాళి.. పోతరాజుల విన్యాసం..
- తెలంగాణ సంస్కృతికి బోనాలే నిదర్శనం అన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

# పన్నులు, బిల్లులు మావి ఆదాయం మాది



సింహవాహిని లాల్ దర్వాజా అమ్మవారిని దర్శించుకొన్న కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



మార్చి సత్తా చాటుదాం

పోటీలు పడ్డ యువత

- మా ఆలయాలకు నిధులెందుకు మనమెందుకు అడుక్కోవాలి?
- బీజేపీ అధికారంలోకి వస్తే...అత్యధిక నిధులిచ్చి గర్వపడేలా ఉత్సవాలు నిర్వహిస్తాం
- పాతబస్తీ వదిలి వెళ్లిన ప్రజలంతా తిరిగి రావాలని పిలుపు
- వాళ్లను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత బీజేపీ తీసుకుంటుంది
- హిందువులందరినీ ఓటు బ్యాంకుగా
- ప్రాణం ఉన్నంత వరకు హిందూ ధర్మరక్షణ కోసం పోరాడతా
- ప్రతి ఒక్కరూ హిందూ ధర్మణ కోసం ప్రతిజ చేయాలని పిలుపు
- లాల్ దర్వాజ సింహవాహిని ఉత్సవాల్లో బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- బండి సంజయ్ పర్యటనలో కాషాయ శ్రేణుల సంబురం
- బోనమెత్తుకుని సంజయ్ కు ఘన స్వాగతం పలికిన మహిళలు
- సంజయ్ తో సెల్ఫీలు దిగేందుకు
- ఉదయం నుండి సాయంత్రం పొద్దుపోయే వరకు పాతబస్తీలో గల్లీగల్లీ తిరుగుతూ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
"పన్నులు కట్టేది మనం. బిల్లులు కట్టేది మనం...సర్కారుకు ఖజానా చేకూర్చేది మనం. మరి మన ఆలయాల కోసం, బోనాల కోసం పైసలియ్యాలంటూ ప్రతి ఏటా బిచ్చమెత్తుకునే దుస్థితి మనకెందుకు?"అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధికారంలోకి వస్తే ఎవరినీ యాచించే అవసరమే లేకుండా బోనాల ఉత్సవాలతోపాటు హిందువుల పండుగలన్నింటికీ నిధులు కేటాయించి ప్రతి ఒక్క హిందువు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. టెర్రరిస్టుల బాంబు పేళుల్లు, జిహాదీ గ్యాంగులతో ఇల్లు వాకిలి వదిలివెళ్లిన పాతబస్తీ ప్రజలంతా



## పాతబస్తీలో బోనాలు రాహుల్ సిప్లిగంజ్ కు రూ.1 కోటి నజరానా

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. సొంత కృషితో ఎదిగిన అతడు మార్గదర్శకుడు అని పేర్కొన్నారు.
పాతబస్తీ నుంచి ఆస్కార్ వరకు..
హైదరాబాద్ పాతబస్తీ కుర్రాడైన రాహుల్ సిప్లిగంజ్.. తన సింగింగ్ టాలెంట్తో

## మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ

- జులై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన
- జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన
- 25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన



**ఢిల్లీ వెలుతురు జూలై 20:**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది.



## బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం

## దేశానికి జాతీయ భాష అవసరం లేదు

- హిందీ భాషా రగడపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- జైపూర్ లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- హిందీ జాతీయ భాష కాదని, దేశంలో అనేక అధికార భాషలున్నాయని వెల్లడి
- హిందీని బలవంతంగా రుద్దుతామంటే కుదరదని స్పష్టీకరణ



**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
బీహార్లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదు. అయితే ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. భారత ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? బీహార్లో జరుగుతున్న పరిణామాల పట్ల మాకు చాలా అభ్యంతరాలు ఉన్నాయి. దేశంలోని మిగతా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉంటుంది. భారతదేశంలో రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య

## నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు
- మొత్తం 21 సెషన్ల పాటు సమావేశాలు
- పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ఎన్డీయే సర్కారు



**ఢిల్లీ వెలుతురు జూలై 20:**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 (సోమవారం) నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. మొత్తం 21 సెషన్లు జరగనుండగా, ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్ మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరామం ఉంటుంది.
ఈ వర్షాకాల సమావేశాల్లో... ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లుల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు, భూ-సంపద స్థలాలు, భూపరిరక్షణ మరియు నిర్వహణ బిల్లు, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లు, భారతీయ నిర్వహణ సంస్థల (సవరణ) బిల్లు, మరియు పన్ను చట్టాల (సవరణ) బిల్లు ఉన్నాయి.

## పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

*రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను సుఖశాంతులతో చల్లగా చూడాలని అమ్మ వారిని మంత్రి ప్రార్థించారు.*



**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
హైదరాబాద్ నగరంలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు..నగరమంతా



వీధి వీధిన ఎక్కడ చూసినా పోతరాజుల ఆటలు, అమ్మవారి పాటలతో, భక్తుల బోనాల సమర్పణలతో ఆధ్యాత్మిక పరిమళాలు వీస్తున్నాయి. ఆదివారం రోజున యూసుఫ్ గూడ లక్ష్మీనర్సింహనగర్ లోని పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలను సుఖశాంతులతో చల్లగా చూడాలని అమ్మ వారిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వల్లల చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ గార్లతో కలిసి పాల్గొనడం జరిగింది.


## బీజేపీ హైకమాండ్ చెబితే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తా

- రాజాసింగ్

- పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న రాజాసింగ్
- ఇటీవలే బీజేపీకి రాజీనామా
- ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వైనం



**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే



## వైభంగా బోనాలు... అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలి

- బోనాలు విజయవంతంగా అయ్యేందుకు కృషి చేసినవారికి ధన్యవాదాలు
- గతం ఏడాది కంటే నిధులు పెంచి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## వైభవంగా ఆషాడ మాసం బోనాల జాతర...

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 20:**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక నిలిచే ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో అఖిల గాండ్ల తెలికుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాల శోభాయాత్రను ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక మార్వాడి ధర్మశాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బోనాలు జాతర కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. ముందుగా గాండ్ల కులస్థులతో కలిసి బోనాల కుండలకు ప్రత్యేక పూజలు చేసి, బోనం కుండను తలపై ఎత్తుకొని శోభయాత్రలో పాల్గొన్నారు. బోనాల జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారు, పోతరాజులు, పెద్దపులి వేషధారణలో చేపట్టిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మార్వాడి ధర్మశాల నుండి పట్టణ పురవీధుల గుండా అశోక్ రోడ్ లోని పెద్ద పోచమ్మ వరకు శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. అనంతరం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండగ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి దయతో పాడి పంటలు సమృద్ధిగా పండి, పిల్లపాలలు గొడ్డుగోజ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గాండ్ల కుల సంఘం నాయకులు, కులస్తులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాతబస్తీలో బోనాలు రాహుల్ సిప్లిగంజ్ కు రూ.1 కోటి నజరానా

అంచెలంచెలుగా ఎదిగాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులను అలరించాడు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే! ఆస్కార్ అవార్డు పొందిన తర్వాత రాహుల్కు 2023 మే 12న టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహం అందించారు.
గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్ లోనూ..
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోటి రూపాయల నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా రాహుల్ సిప్లిగంజ్ ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వం నుంచి బహుమతి ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. ఆదివారం (జూలై 20న) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్కు రూ.కోటి నజరానా ప్రకటించారు.

## బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దతెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందన్నారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందన్నారు. బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

## మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ

బ్రిటన్ పర్యటన (జులై 23-24) : బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జులై 23-24 తేదీల్లో యూకేను సందర్శిస్తారు. మోదీ యూకేలో పర్యటించడం ఇది నాలుగోసారి. ఈ సందర్శనలో భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సీఎస్పీ) పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరుగనున్నాయి. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నాయకులు చర్చించనున్నారు. ఈ సందర్శనలో భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ)పై కూడా కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.
మాల్దీవుల పర్యటన (జులై 25-26) : జులై 25-26 తేదీల్లో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తారు. మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇది మూడోసారి. అంతేకాదు, ముయిజ్జు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏ దేశాధినేత లేదా ఏ దేశ ప్రధాని మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో మోదీ, మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'గౌరవ అతిథి'గా పాల్గొననున్నారు. 2024 అక్టోబరులో ముయిజ్జు భారత్ పర్యటనలో ఆమోదించిన 'భారత్-మాల్దీవ్స్ సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' అమలు పురోగతిని ఇరు నాయకులు సమీక్షించనున్నారు. ఈ సందర్శన భారత్ 'నైబర్హుడ్ ఫస్ట్' (పొరుగు దేశానికి మొదటి ప్రాధాన్యత) విధానం మరియు 'విజన్ మహాసాగర్' కింద మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## దేశానికి జాతీయ భాష అవసరం లేదు

విభేదాలు, విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. వారు, మనము అని ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బీహార్ పరిణామాలు ఉన్నాయన్న అనుమానం కలుగుతుంది. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన, నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ఈ దేశంలోని ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ పర్సంటేజ్ చాలా తక్కువగా ఉండడం కూడా ఇందుకు ఒక కారణం. ఎన్నికల తరువాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే ఇలాంటి విషయాల మీద దృష్టి పెట్టాలి. ఇండియా లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయిన కూడా దానిమీద చర్యలు తీసుకోవాలి బీహార్లో ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతయ్యాయని అంటున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే అక్కడ ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయింది. భారతీయత మాత్రమే దేశంలోని కోట్లాది మందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరపున వారి సమస్యలను పార్లమెంట్లో మరింత సమర్థవంతంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన ఉంది. ప్రతి రాష్ట్రానికి ఉన్న జనసంఖ్య ఆధారంగా పార్లమెంటులో ఆ రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో పునర్విభజన జరిగేది. అందుకే గతంలో ప్రతి 10 సంవత్సరాలకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగేది. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి భారత పార్లమెంటు స్థానాలను 543 దగ్గర ఫ్రీజ్ చేశారు. 30 సంవత్సరాల తర్వాత మళ్లీ నియోజకవర్గ పునర్విభజన చేస్తామన్నారు. ఈలోపు ఫ్యామిలీ ప్లానింగ్ అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దానికి అనుగుణంగా దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణలో పకడ్బందీగా అమలు చేశారు. అందుకే 1948లో 26 శాతంగా ఉన్న సౌత్ ఇండియా పాపులేషన్ 19 శాతానికి తగ్గింది. కానీ ఉత్తర భారతదేశంలో ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయలేక ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో 1950 నుంచి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగింది. అదే కేరళలో 69 శాతం మాత్రమే జనాభా పెరిగింది. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామని అనడం అన్యాయం కాదా? ఉత్తరప్రదేశ్ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్లో ప్రాతినిధ్యాన్ని పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదు. నియోజకవర్గాల పునర్విభజనలో జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ కాంగ్రెస్తో పాటు బీఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉంది. అందుకే మొన్న చెన్నైలో జరిగిన సమావేశంలో ఒకే అభిప్రాయాన్ని మేము వ్యక్తం చేసాం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ముందుగా అందుబాటులో ఉండేది ఎమ్మెల్యేనే. అందుకే ఎమ్మెల్యే స్థానాలను పెంచాలన్నదే మా పార్టీ అభిప్రాయం. ఇప్పుడున్న ఎంపీ స్థానాలని అలానే కొనసాగించాలి. ప్రధానమంత్రిని ఉత్తర భారతదేశం నిర్ణయించాల్సి వస్తే. రేపు ఆ ప్రభుత్వం ఆ ప్రాంతం ప్రయోజనాలకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుంటుంది కానీ దక్షిణ భారతదేశం అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెబుతున్న మాటల్ని మేము నమ్మడం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పారు. కానీ ఇప్పటివరకు చేయలేదు. కానీ ఎవరు అడగకముందే వారి రాజకీయ ప్రయోజనాల కోసం జమ్ము కాశ్మీర్, అస్సాంలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచారు. ఎక్కడైతే భారత ప్రభుత్వం హామీ ఇచ్చిందో పార్లమెంట్ సాక్షిగా చట్టం చేసిందో అక్కడ మాత్రం ఎమ్మెల్యే స్థానాలను పెంచలేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, లక్ష్యాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అందుకే మేము పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదు. దేశంలో ప్రజాస్వామ్యం ఉంది మూకస్వామ్యం లేదు. తనకు ఇష్టం వచ్చినట్లు బీజేపీ చేస్తామంటే కుదరదు.

# పన్నులు, బిల్లులు మావి ఆదాయం మాది



తిరిగి తమ సొంత ఇండ్లకు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "పాతబస్తీ వాసులారా... మీ అందరికీ అప్పీల్ చేస్తున్నా.... సింహవాహిని అమ్మవారి సాక్షిగా, భాగ్యలక్ష్మి పాదాల సాక్షిగా మీకు అండగా నేనున్నా...పాతబస్తీ మీది. మీకే భయం అక్కర్లేదు. మీ ఇంటికి మీరు రండి. మిమ్ముల్ని రక్షించే బాధ్యత మేం తీసుకుంటాం. హిందువులందరినీ ఓటు బ్యాంకుగా మార్చి హిందువుల సత్తా చాటుతాం."అంటూ భరోసా ఇచ్చారు. పాతబస్తీ బోనాల సందర్భంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం పొద్దుపోయేదాకా బండి సంజయ్ గల్లీ గల్లీ తిరుగుతూ అమ్మవార్ల ఆలయాలను దర్శిస్తూ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం మూసారాంబాగ్ పోచమ్మ బోనాల ఉత్సవాలతో ప్రారంభమైన బండి సంజయ్ యాత్ర అక్బర్ బాగ్, సైదాబాద్, కుర్మగూడ, మాదన్నపేట, రక్షాపురం, గౌలిపురా, అక్కన్నమాదన్న హరిబౌలి ఆలయాల మీదుగా భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం



శ్రీ భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకొన్న కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

వద్దకు చేరుకున్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని వేలాది భక్తులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నారంటే...
పాతబస్తీలో ఏ గల్లీ చూసినా మహిళలంతా అమ్మవారిలా తయారై పండుగ చేసుకుంటున్నరు. పిల్లలు, యువత అంతా బోనాల ఉత్సవాల్లో జోష్ తో ఉన్నరు. బోనం అంటే అమ్మవారికి ఇష్టంగా సమర్పించే నైవేద్యం. ఈ పండుగకు ఓ సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. ఈ వానా కాలంలో అనేక రోగాలు పుట్టుకొస్తయ్. వాటినుండి తప్పించి సల్లంగ సూడు తల్లీ అని అమ్మవారికి మొక్కుకుని ఈ బోనం సమర్పిస్తారు. బోనం చుట్టూ పసుపు పూస్తం. వేపాకులు కడ్తం. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్ లు నాశనమై మన ఆరోగ్యం పైలంగా ఉంటదని నమ్ముతం.
250 ఏళ్ల క్రితం ప్లేగ్ వ్యాధితో జనం పిట్టల్లా రాలిపోతుంటే.. ఈ వ్యాధి తగ్గితే అమ్మవారికి గుడి కట్టించి బోనాలు జరుపుతామని అప్పటి జవాన్లు, ప్రజలు మొక్కుకున్నారు. అమ్మవారి దయతో ఆ వ్యాధి తగ్గిపోవడంతో సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి గుడి కట్టించి ఘనంగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నం. 1908లో మూసీ నది వరదలతో హైదరాబాద్ మొత్తం అతలాకుతలమైతే... ఇట్లనే అమ్మవారికి మొక్కుకుంటే తగ్గిపోయింది. అప్పటి నుండి లాల్ దర్వాజా అమ్మవారికి బోనాల ఉత్సవాలను జరపడం ఆనవాయితిగా మారింది. భాగ్యనగరాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ ఎల్లవేళలా రక్షిస్తున్న మన భాగ్యలక్ష్మిసహా అమ్మవార్లందరినీ దర్శించుకునేందుకు ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది.
1908లో మూసీ నది వరదలతో హైదరాబాద్ మొత్తం అతలాకుతలమైతే... ఇట్లనే అమ్మవారికి మొక్కుకుంటే తగ్గిపోయింది. అప్పటి నుండి లాల్ దర్వాజా అమ్మవారికి బోనాల ఉత్సవాలను జరపడం ఆనవాయితిగా మారింది. భాగ్యనగరాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ ఎల్లవేళలా రక్షిస్తున్న మన భాగ్యలక్ష్మిసహా అమ్మవార్లందరినీ దర్శించుకునేందుకు ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. ఇయాళ ఇగల్లీగల్లీలోనూ ప్రతి ఏటా బోనాల పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటూ సంస్కృతిని కాపాడుకుంటున్నాం. తరాలు మారినా, అంతరాలు ఏర్పడ్డా బోనాల పండుగ ఆగదు.. అమ్మవారికి ఇష్టంగా బోనం సమర్పిస్తాం. హిందూ సాంప్రదాయాన్ని కొనసాగిస్తాం. శక్తివంతమైన పండుగ బోనాలు. ప్రతి ఏటా అమ్మవారిని దర్శించుకుని హిందువుగా పుట్టినందున ఈ దేశం, హిందూ ధర్మ రక్షణ కోసం ప్రాణం ఉన్నంత వరకు పనిచేస్తా.
సింహవాహిని అమ్మవారి దయ, భాగ్యలక్ష్మి అమ్మవారి కరుణా కటాక్షంవల్ల అందరం చల్లగా ఉన్నాం. నేను సైతం భాగ్యలక్ష్మి అమ్మవారి కరుణా కటాక్షాలతోనే ప్రజా సంగ్రామ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని తెలంగాణ హిందుత్వాన్ని విస్తరించినం. ఈ సందర్భంగా యూపీఏ పాలనలో టెర్రరిస్టుల బాంబు పేలుల్లు, జిహాదీ గ్యాంగులతో ఇల్లు వాకిలి వదిలివెళ్లిన పాతబస్తీ ప్రజలను అప్పీల్ చేస్తున్నా.... సింహవాహిని అమ్మవారి సాక్షిగా, భాగ్యలక్ష్మి పాదాల సాక్షిగా మీకు అండగా నేనున్నా...పాతబస్తీ మీది. మీకే భయం అక్కర్లేదు. మీ ఇంటికి మీరు రండి. మిమ్ముల్ని రక్షించే బాధ్యత మేం తీసుకుంటాం. హిందువులందరినీ ఓటు బ్యాంకుగా మార్చి హిందువుల సత్తా చాటుతాం. దేశంలోని ఏ ప్రముఖుడు వచ్చినా భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేలా చేశామంటే హిందూ సమాజ శక్తికి నిదర్శనం. చార్మినార్ వద్ద ఒకప్పుడు బొట్టు పెట్టుకుని కాషాయ జెండా పట్టుకోవాలంటే భయపడే రోజుల నుండి ఇయాళ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా జై శ్రీరాం అని గర్జించి గాండ్రించి సత్తా చాటిన సమాజం నా హిందూ సమాజనిదే.
ఈ పండుగ సందర్భంగా అందరం ప్రతిజ చేద్దాం. ఈరోజు అన్ని పార్టీలు 12 శాతం ముస్లిం ఓట్లకు కక్కుర్తి పడుతున్నాయి. హిందువులంతా గంపగుత్తగా మారరనే ఉద్దేశంతో వాళ్లకు వంత పాడుతున్నాయి. ఈ తరుణంలో మనం ఏం చేస్తే తెలంగాణలో రామరాజ్యం వస్తుందో ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది.
ఇయాళ ఏ ఆలయాలకు పోయినా రెండు పార్టీలు మాకు హారతి ఇవ్వడం లేదు. ప్రోటోకాల్ ఇవ్వడం లేదని కొట్లాడుకుంటున్నారు. కానీ మేం అలా చేయడం లేదు. పాతబస్తీలో బీజేపీ అధికారంలోకి వస్తే బోనాల పండుగకు నిధులు కేటాయించి ఎవరిని యాచించే దుస్థితి లేకుండా చేస్తాం. ప్రతి హిందువు గుండెమీద చేయి వేసుకుని ఆలోచించాలి.
హిందూ ఆలయాల కోసం పైసలు అడుక్కోవాల్సిన ఖర్మ హిందువులకు ఎందుకు వచ్చింది? పాతబస్తీలో పన్నులు కడుతున్నది, నల్లా బిల్లులు, కరెంట్ సహా ప్రతి బిల్లును హిందువులు చెల్లిస్తున్నరు. కానీ ఒక వర్గం మాత్రం బిల్లులు చెల్లించకుండా బెదిరిస్తున్నరు. ఈ దుస్థితి పోవాలంటే తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి రావాలో ఆలోచించాలి. దయచేసి ప్రతి ఒక్కరూ "హిందూ ధర్మ రక్షణ కోసం, సమాజ హితం కోసం, సనాతన ధర్మం కోసం పాటు పడుతానని ఆపదొస్తే హిందువుగా ముందుకు వచ్చి యుద్ధం చేయాలని కోరుతున్నా.

## నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

అలాగే, ఆదాయపు పన్ను బిల్లు 2025ని కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లును ఫిబ్రవరిలో సెలెక్ట్ కమిటీకి పంపించారు. బుధవారం ఈ కమిటీ తన నివేదికను స్వీకరించింది. దీనిని సోమవారం లోక్సభలో దీనిని సమర్పించే అవకాశం ఉంది. ఇంకా, మణిపూర్లో రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి మరియు రాష్ట్ర డిమాండ్ ఫర్ గ్రాంట్స్ను ఆమోదించడా నికి పార్లమెంట్ అనుమతిని కోరనుంది. గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య సర్దుబాటు బిల్లు 2024, వ్యాపార నౌకాయాన బిల్లు 2024, మరియు భారతీయ ఓడరేవుల బిల్లు 2025 వంటి బిల్లులు కూడా లోక్సభలో ఆమోదం కోసం పెండింగ్లో ఉన్నాయి. ఈ సమావేశాల్లో బీజేపీ నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్తో సహా ప్రతిపక్షాల మధ్య వాడీవేడిగా సాగనుంది. బీహార్లో ఎన్నికల జాబితాల వివాదం, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వాదనలు ఈ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా ఉండనున్నాయి.

## వైభంగా బోనాలు... అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలి

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
హైదరాబాద్ మహానగరంలో ఆషాఢ మాస బోనాల వేడుకలు ఈ సంవత్సరం జూన్ 26న గోల్కొండ కోటలోని శ్రీ జగదంబిక అమ్మవారి ఆలయంలో బంగారు బోనంతో ప్రారంభం కాగా... ఆదివారం సింహవాహిని బోన సమర్పణతో ముగిశాయి. అయితే బోనాల అనంతరం, జులై 21న హంపి నుండి తీసుకొచ్చిన లక్ష్మి ఏనుగుపై అమ్మవారి ఘటం ఊరేగింపు డప్పు నృత్యాలు, పోతరాజు ప్రదర్శనలతో వైభవంగా జరగనుంది. ఇందుకోసం రాష్ట్ర దేవదాయశాఖ అధికారులు సకల ఏర్పాటు చేశారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందనీ సురేఖ చెప్పారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందనీ వివరించారు. గోల్కొండలో మొదటి



బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందనీ గుర్తు చేశారు. కాగా, బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన దేవాదాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ సందర్భంగా గత సంవత్సరం కంటే ఈసారి బోనాలకు అధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్చార్జి మినిస్టర్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పదవీ విరమణ చేయడం క్రీడల్లో వలె గెలుపొందినట్లే.

**- స్పోర్ట్స్ మెన్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20**
ఉద్యోగులు జీవితాంతం పని చేసి, కుటుంబ సమస్యలను, వృత్తిలో ఇబ్బందులను అధిగమించి, ఒడిదడుగులు లేకుండా, ఉద్యోగం చేస్తూ, పదవీ విరమణ చేయడం, ఆటల్లో పాల్గొని గెలుపొందినట్లేనని, స్పోర్ట్స్ మెన్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ, పులియాల రవికుమార్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్పి గార్డెన్లో, ముడిమడుగు శంకర్, పదవి విరమణ సందర్భంగా, ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్ననాటి నుండి ఎన్నో ఆటు పోట్లను, ఎదుర్కొని విద్యను అభ్యసించి, రాష్ట్ర చరిత్రలోనే గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీరుగా పని చేసి పదవి విరమణ పొందడం , ఎంతో అభినందనీయమని, ఆయన శేష జీవితమంతా, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించేందుకు వినియోగించాలని ఆయన కోరారు. మేమందరం ఒకే తరం వారము అయినందున, రానున్న రోజుల్లో ప్రతి సమస్యను, తమ సమస్యగా భావించి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామని, చదువుకునే విద్యార్థులకు డబ్బులు లేక ఇబ్బందులకు గురవుతున్న వారికి సహాయ సహకారాలు అందించి, వారి చదువులను కొనసాగించేందుకు మేమందరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే, ఎంపీ,లు బెల్లంపల్లి పట్టణంలో విద్యకు సంబంధించిన ప్రత్యేక ఇన్స్టిట్యూషన్స్ ను, తీసుకువచ్చి, బెల్లంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ పర్సనల్ సెక్రెటరీ, ఎస్ కే రాజ్ మహమ్మద్, ఆయన అనుచరులు, రత్నం రాజన్న, ఇప్ప తిరుపతి, మెడికల్ కిషన్, వెంకటేష్, ఏనగందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు

# యువత ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్
# మాటల మాయలో గెలిచిన ప్రభుత్వ నిర్లక్ష్యం,,!

తెలంగాణలో 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన హామీల జాబితా చూస్తే ఓటర్లలో ఆశల వెల్లువ కనిపించింది. ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు 'ఊజ్వలా' గ్యాస్ మళ్ళీ ఇవ్వడం, 6 గ్యారంటీలు అంటూ ప్రచార వేగాన్ని పెంచారు. కానీ ఇప్పుడు, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి ఆ హామీలన్నీ బాధ్యతగా కాకుండా ఓటర్లను మభ్యపెట్టే సాధనంగా మారాయి.వెళితే మళ్లీ వస్తాం, ఇచ్చే భృతి రూ. 4,000 అన్నారు. ఒక్క నోటిఫికేషన్ రాలేదు. ఉద్యోగాలపై చెప్పిన మాటలన్నీ ఇప్పటి వరకు వాయిదాలు మాత్రమే. ఈ నిర్లక్ష్యం మాటలపై ఓట్లు తీసుకున్న తీరుకు ప్రతిబింబంగా నిలుస్తోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. యువతకు ప్రతినిధులుగా నిలబడే నాయకులు ఇప్పుడేమీ మాట్లాడటం లేదు. వారిలోకి వెళ్లే ధైర్యం కూడా లేదనిపిస్తోంది.రాష్ట్రంలో రైతులకు వరుసగా కరువు ముప్పు, నీటి కష్టం, విత్తనాల కొరత ఉండగా... 'రైతు బాంధవ్' వంటి మాటలే విన్నాం కానీ చర్యలు కనబడలేదు. 'ఇందిరమ్మ ఇంటి' పేరుతో నూతన పథకం ప్రకటించినా, గడిచిన ఆరు నెలల్లో ఒక ఇంటి నిర్మాణానికి కూడా శ్రీకారం పడలేదు. ప్రజల అవసరాలను అర్థం చేసుకోకుండా ప్రకటించిన హామీలు నిండా ఒట్టుగా మారిన ఈ పరిస్థితి ఎన్నికల ముందున్న అబద్ధపు ప్రచారాలను నిర్ధారిస్తుంది.ప్రజలకు ఇచ్చే మాటల్ని అక్షరాల అమలు చేస్తామన్న నమ్మకాన్ని కలిగించిన కాంగ్రెస్, ఇప్పుడు హామీలన్నింటినీ 'చర్చలో ఉన్నవి', 'పరిశీలించాల్సినవి' అంటూ మళ్ళీ ప్రజలను ఎదురు చూస్తున్న స్థితిలో ఉంచింది. ముఖ్యంగా డిగ్రీ పట్టభద్రులకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు మళ్లీ ఉపాధి హామీ, రేషన్ బియ్యాన్ని మరింత మెరుగుపరిచే ప్రకటనలు కూడా ఇంకా అలసిపోయిన ఫైలులే.ఇప్పుడు ఎన్నికలు మళ్లీ సమీపిస్తున్నాయి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు. మునిసిపాలిటీలు, జడ్పీలు, పంచాయతీలు... ఓట్లకోసం మళ్లీ అదే వాగ్దానాల మోత మోగనుంది. కాని ప్రజలే ఈసారి ప్రశ్నించాలి – గతంలో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారు? మాటలకే ఓటేయాలా? లేకపోతే వాటి అమలే చూసి ఓటేయాలా?తెలంగాణ రాష్ట్రంలో యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సమస్యల్లో అత్యంత ముఖ్యమైనది నిరుద్యోగం. చదువు పూర్తి చేసిన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక భవిష్యత్తుపై గుబురుపడుతున్నారు. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో ధైర్యంగా నిరుద్యోగ భృతి గురించి హామీ ఇచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ప్రతి నిరుద్యోగ యువకుడికి రూ. 4,000 నుండి రూ. 5,000 వరకు ప్రతి నెలా భృతి అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ఈ హామీ యువతలో నమ్మకం కలిగించి, ఓటర్లను ఆకర్షించింది.అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాదికి చేరువవుతున్నా ఈ హామీ పై ఏమాత్రం చర్యలు కనిపించడంలేదు. అసలు ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఎటువంటి స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదు. ఎంతమంది లబ్ధిదారులు? అర్హతలు ఏమిటి? ఎప్పుడు ప్రారంభిస్తారు? ఇలా ఏ ప్రశ్నకూ సమాధానం లేదు. ఒకసారి సభలో ప్రస్తావించినా, వాయిదాలు వేస్తూ "ఆర్థిక పరిస్థితులు బాగోలేదు, పరిశీలిస్తున్నాం" అని తప్పించుకుంటున్నారు.నిరుద్యోగ భృతి కేవలం ఓటర్లను మభ్యపెట్టే హామీగా మిగిలిపోయిందా అనే అనుమానాలు యువతలో పెరుగుతున్నాయి. ఉద్యోగాలు కల్పించలేకపోయినా కనీసం భృతి ద్వారా కొంత ఊరటనిచ్చే నైతిక బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించలేకపోతోంది. ఇది నేరుగా ఎన్నికల హామీని ఉల్లంఘించినట్టే.ఇదిలా ఉంటే, భృతి ఎప్పుడిస్తారు అని అడిగితే – "మూడో త్రైమాసికంలో మొదలవుతుందేమో", లేదా "ఇప్పుడు డేటా సేకరణ జరుపుతున్నాం" వంటి పొంతనలేని సమాధానాలతో వ్యవహరిస్తున్నారు. ఇది ప్రభుత్వ నిర్వీర్యతను, హామీల పట్ల గల నిర్లక్ష్యతను ప్రతిబింబిస్తుంది. ప్రజాస్వామ్యంలో మాట ఇచ్చిన నాయకుడు, అది అధికారంలోకి వచ్చాక మరిచిపోతే – ప్రజలు మళ్లీ నమ్మకంగా ఓటు వేయగలరా?ఒక్క రూపాయి చెల్లింపూ జరగని ఈ నిరుద్యోగ భృతి హామీ, ప్రభుత్వ పాలనకు గౌరవం కరువైందన్న స్పష్టమైన సంకేతం. యువతకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడంలో విఫలమైన నాయకత్వానికి, ప్రజలే తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఇది.2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటి లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పదే పదే యువతను ఉద్దేశించి "ఉద్యోగాల పంట పండిస్తాం" అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఎనిమిదేళ్లు దాటిన తరువాత కూడా, స్పష్టమైన, విస్తృతమైన ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.TSPSC ద్వారా కొద్ది నోటిఫికేషన్లు వెలువడ్డాయి కానీ అవి గత ప్రభుత్వంలో ప్రకటన దశలో ఉన్నవే. కొత్తగా ప్రకటించిన పోస్టుల సంఖ్య చాలా తక్కువ. పోలీస్, ఉపాధ్యాయ, గ్రూప్ సర్వీసెస్ వంటి విభాగాల్లో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ, తాజా ప్రభుత్వం వాటిపై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యంగా ఉంది.ప్రస్తుతం లక్షలమంది నిరుద్యోగ యువత గ్రూప్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కానీ నోటిఫికేషన్ల లోపం వల్ల వారి ఆశలు నిరాశల్లోకి జారుతున్నాయి. వాస్తవానికి, ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించి, రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు పూర్తయ్యే వరకు కనీసం 6–18నెలలు పడుతుంది. అయినా ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం, హామీలపై ప్రభుత్వం నిబద్ధతతో లేదన్న భావనను పెంచుతోంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ హామీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "రైతులకు రోజుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం", "గృహ వినియోగదారులకు సహాయక పథకాలు అందిస్తాం" అంటూ ఘనంగా హామీలు గుప్పించారు. ఇది గ్రామీణ ఓటర్లను, ముఖ్యంగా రైతులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన ప్రజాపంథిత హామీ. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ సరఫరాలో వాస్తవంగా మారిందేమీ కనిపించడం లేదు.ప్రస్తుతం రాష్ట్రంలో ఊరూరా విద్యుత్ కోతలు, తాత్కాలిక సరఫరా, లో వోల్టేజ్ సమస్యలు, ఫ్యూజ్ కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు అన్నీ ఊర్ల జీవనశైలిపై ప్రభావం చూపుతున్నాయి. రోజుకు 24 గంటలు ఉచిత విద్యుత్ అన్న హామీ, చాలాచోట్ల 6–8 గంటలకే పరిమితమవుతోంది. ముఖ్యంగా రైతులకు అవసరమైన సమయాల్లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం వారి సాగు పనులను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తి లోపం వల్లా? లేక సరఫరా నిర్వహణలో పాలన వైఫల్యమా? అనే ప్రశ్నలు ప్రజల్లో ఊగిపోతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు "విద్యుత్ పుష్కలంగా ఉంది" అని చెబుతున్నా, రైతులు మాత్రం ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతున్నాయని, కనెక్షన్ల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వాపోతున్నారు.అంతేకాక, పలు గ్రామాల్లో విద్యుత్ బిల్లుల పెంపు, మెటర్ ఏర్పాట్లు వంటి చర్యలు ఉచిత విద్యుత్ హామీకి విరుద్ధంగా ఉన్నాయి. హామీ ప్రకారం ప్రజలు ఉచిత సేవలపై ఆశలు పెట్టుకుంటే, ఇప్పుడు వారిపై మళ్లీ ఖర్చు భారం పడుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో, ఎన్నికల హామీలు కేవలం ఓట్ల కోసమేనా? అనే అనుమానం ప్రజల్లో కలుగుతోంది. విద్యుత్ సరఫరా, వ్యవస్థాపక సమస్యలు, స్థానిక స్థాయిలో అధికారులు స్పందించకపోవడం all combine to expose the gap between promise and practice.

అందుకే విద్యుత్ పథకాల్లో ఉన్న ఈ అసమతుల్యత, ప్రభుత్వం ఓటుకు ముందు చెప్పిన మాటలు, అధికారంలో చేసిన చర్యల మధ్య పెద్ద తేడాను బట్టబయలు చేస్తోంది. ప్రజలు దీన్ని గుర్తుంచుకుని, హామీ కన్నా అమలుకే ఓటు వేయాలన్న ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటి – ఇందిరమ్మ ఇళ్లు. ఈ పథకం కింద రాష్ట్రంలోని పేదలకు రూ. 5 లక్షల విలువైన ఇల్లు కట్టిస్తామని, అవసరమైతే స్థలం కూడా కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు ఇది ఎంతో ఆశాజనకంగా అనిపించింది. నిజంగా ఇల్లు కట్టించే వసతి కల్పిస్తే, అది ప్రజల జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురాగలిగేది.కానీ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిదేళ్లు కావొస్తున్నా, ఈ పథకం మాటల్లోనే మిగిలిపోయింది. ఇప్పటి వరకు ఎక్కడా భూముల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించలేదు. అమలు కోసం నిధులను కేటాయించిన సమాచారం లేదు. ఏ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు నిర్మించబోతున్నారు? ఎవరు అర్హులు? ఎంపిక ఎలా చేస్తారు? అనే అంశాలపై ప్రభుత్వం పూర్తి మౌనమే పాటిస్తోంది.ఇక పాత ఇండ్లు గల పేదవారి పునర్నిర్మాణానికి కూడా మద్దతు లేదు. జిల్లాల స్థాయిలో ఉన్న గృహనిర్మాణ శాఖలు కనీసం దిశానిర్దేశం లేకుండా పని చేస్తున్నాయి. వాస్తవానికి ఇళ్ల నిర్మాణం అనేది ఒక దీర్ఘకాలిక లక్ష్యం – దీని కోసం ముందుగానే కార్యాచరణ పథకాలు రూపొందించి, దశలవారీగా అమలు చేయాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పిన హామీకి కనీస బీజాంకురం కూడా వేయలేదు.ఇది స్పష్టంగా హామీలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. మాటలకంటే కార్యాచరణే ముఖ్యమన్న భావన ప్రజల్లో బలపడుతోంది. తెలంగాణలో ఆరోగ్యరంగ అభివృద్ధి అనే పేరు చెప్పి ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే స్థాయిలో ప్రజల బాగోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల ముందు ఉచిత వైద్యం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు, వైద్య సౌకర్యాల్లో విప్లవాత్మక మార్పులు అనే హామీలతో ఓటర్లను ఆకర్షించింది.కానీ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా, ఈ హామీలను అమలు చేసే దిశగా పెద్దగా అడుగులు పడినట్టు కనిపించడంలేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు – ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక పరికరాల కొరత, వైద్య సిబ్బంది లోపం, మెడిసిన్ లభ్యత లేని సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడే పేద ప్రజలకు, ఆసుపత్రుల్లో వైద్యులు లేరని, టెస్ట్‌లు బయట చేయించుకోవాలని సూచించడమో, లేదా మందులు దొరకవని చెప్పడమో మామూలైపోయింది. ఇది ఉచిత వైద్యం అన్న హామీని నిర్వీర్యంగా మార్చేస్తోంది. కొన్ని జిల్లాల్లో పీహెచ్‌సీలను మూసివేసినట్టు సమాచారం, కొన్నింటిలో కేవలం ఒక నర్సు లేదా ఒక కాంపౌండర్‌తోనే సర్వీసులు నడుస్తున్నాయి. పరిశుభ్రత లేకపోవడం, రోగులకు మంచాలు లేక ఖర్చుతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి రావడం వంటి అంశాలు నిత్యసంభవాలు. అలాగే, ఆరోగ్య శ్రీ పథకంపై కూడా స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రైవేట్ ఆసుపత్రుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ హామీలన్నీ కేవలం ముద్రణలోనే పరిమితమైపోయాయా అన్న అనుమానం ప్రజల్లో నెలకొంటోంది. ఆరోగ్య రంగం ప్రభుత్వ జవాబుదారీతనానికి అద్దం పడే రంగం. అయితే ప్రస్తుత పాలకులు అక్కడ కూడా మాటలకే పరిమితమై, కార్యరూపం దిద్దలేకపోతున్నట్టు స్పష్టమవుతోంది.ప్రజల ప్రాణాలు, ఆరోగ్యంతో సంబంధమున్న వ్యవస్థపై హామీలను అమలు చేయకపోవడం, ఒక బాధ్యతాయుత పాలనకు పరాభవం. ఆసుపత్రుల్లో ఉన్న అసౌకర్యాలు చూస్తే ఉచిత వైద్యం మాటలకే పరిమితమైందని చెప్పక తప్పదు.తెలంగాణలో నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకీ ఆకాశాన్నంటుతున్నాయి. బియ్యం, పప్పులు, కూరగాయలు, గ్యాస్ సిలిండర్, పాలు వంటి ప్రతిరోజూ ఉపయోగించే వస్తువుల ధరలు సామాన్యుడి వడలను తాకే స్థాయికి చేరాయి. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ధరల నియంత్రణ, రేషన్ సదుపాయాల మెరుగుదల వంటి హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం ఈ అంశంపై ఎటువంటి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు.కానీ ప్రభుత్వ విభాగాలు ధరల నియంత్రణకు సంబంధించి ఏ సమావేశాలు నిర్వహించలేదు, ఎలాంటి చెక్‌మేట్స్ అమలు చేయలేదు. మార్కెట్లలో అక్రమంగా నిల్వలు, మత్తెక్కిన ధరలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉల్లిపాయలు, టమాటాలు వంటి సాధారణ కూరగాయలు కూడా ఖరీదైన విందులాగానే మారాయి.రేషన్ సరుకుల పంపిణీ లోపాలు, పీడీఎస్ వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల కూడా ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమవుతోంది. ప్రజలు అనుకున్నదానికి బదులు రెట్టింపు ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రజల నిత్యజీవిత సమస్యలకన్నా రాజకీయ లబ్ధిపై ఎక్కువ దృష్టి పెట్టినట్టు అనిపిస్తోంది. ప్రజల నిత్యావసరాలు పట్టించుకోని పాలన, చివరకు ఓటరు తీర్పులో ప్రతిఫలించే ప్రమాదం ఉందని గుర్తించాలి. తెలంగాణలో రైతులు అనేక సమస్యలతో బాధపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో "రైతుబంధు కంటే గొప్పగా రైతు గ్యారంటీ పథకం" తీసుకొస్తామంటూ హామీ ఇచ్చింది. ప్రతి రైతు కుటుంబానికి ఒక వ్యక్తిగత గ్యారంటీ కార్డు ఇచ్చి, అందులో పేర్కొన్న హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించింది. ఇందులో ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువులు, పంటల రక్షణ, భద్రత, బీమా తదితర అంశాలను ప్రస్తావించారు. కానీ ఈ గ్యారంటీ పేరుకే పరిమితమైపోయింది.ప్రస్తుతం రైతులకు కార్డులు ఇచ్చినంత మాత్రాన అసలు సమస్యలు తీరడంలేదు. కార్డులో ఉన్న హామీలు ఏవీ అమలు కాలేదు. ఎరువుల ధరలు ఎక్కువే ఉన్నాయి, విత్తనాల కొరత నిలిచే ఉంది, పంట బీమా అమలు అస్పష్టంగా ఉంది. ముఖ్యంగా రైతులకు అవసరమైన ఆర్థిక సాయం మాత్రం కనీస స్థాయిలో కూడా అందడంలేదు. గ్యారంటీ కార్డు చేతిలో ఉన్నా, ఫలితం లేని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.కేటాయించిన నిధుల లేమి, కార్యాచరణ పథకాల స్పష్టత లేకపోవడం వల్ల రైతులకు ఈ పథకం ప్రభావితం చేయడంలేదు. గ్రామీణ స్థాయిలో వ్యవసాయ అధికారులు కూడా పథకం వివరాలపై స్పష్టత లేక ఆమోదపూర్వకంగా వ్యవహరించలేకపోతున్నారు. కొన్ని చోట్ల రైతులు అసలే కార్డులు పొందక పోవడమో, లేదా వాటిని ఎలా ఉపయోగించాలో తెలియక గందరగోళంలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, గ్యారంటీ అనే పదం పేరుకే పరిమితమై, కృషి చేసే రైతుల జీవితాల్లో మార్పును తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. మాట ఇచ్చిన పథకాలకు బడ్జెట్ కేటాయింపు లేకపోవడం, వాస్తవిక అంచనాలు లేకుండా హామీలు ఇవ్వడం ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకాన్ని తగ్గిస్తోంది. రైతులు నమ్మిన గ్యారంటీ... ఇప్పుడు హాస్యాస్పదంగా మారిందనడంలో అతిశయోక్తి లేదు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఓ పవిత్రమైన హక్కు. కానీ అది కేవలం ఓటేసినంత పనిగా మిగిలిపోతే దాని విలువ తగ్గిపోతుంది. ప్రతీ ఓటు వెనక ఒక భావం ఉండాలి – "నేను గత పాలనను ఎలా అర్థం చేసుకున్నాను", "మళ్ళీ అదే తప్పు జరుగకూడదని నేనేం చేస్తున్నాను" అనే ఆలోచన ఉండాలి. ఎందుకంటే ప్రజల శక్తి ఓటులోనే ఉంది. అది ప్రభుత్వాన్ని ఏర్పరచే శక్తి మాత్రమే కాదు – తప్పు చేసిన ప్రభుత్వాన్ని బహిరంగంగా తిరస్కరించే ఆయుధం కూడా.ఇప్పటి తరుణంలో మాటల కంటే అమలు ఎంతో ముఖ్యం. వాగ్దానాలు చేయడం రాజకీయాల్లో నిత్యకృత్యంగా మారిపోయింది. ఎన్నికల వేళ ఊహించలేనివి చెప్పి, అధికారంలోకి వచ్చాక మౌనంగా ఉండే నాయకులను మనం ఎన్నడూ చూసే ఉంటాం. "విరాటపర్వానికి 5 లక్షల ఇళ్లు", "నిరుద్యోగ భృతి రూ. 4000", "రైతులకు గ్యారంటీ కార్డులు" వంటి హామీలు మాటలకే పరిమితమవుతున్న వేళ, ప్రజలు మళ్ళీ అలాంటి ప్రచారమయ్యే మాయలో చిక్కకూడదు.స్థానిక సంస్థల ఎన్నికలు అంటే మున్సిపాలిటీలు, పంచాయతీలు, జడ్పీలు వంటి ప్రభుత్వానికి అత్యంత దగ్గరగా పనిచేసే సంస్థలు. ఇవి ప్రజల ప్రతి రోజు జీవితానికి నేరుగా సంబంధించి ఉంటాయి. కనీస పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, ఆరోగ్య సదుపాయాలు – ఇవన్నీ స్థానిక సంస్థల పరిధిలోనే వస్తాయి. అలాంటప్పుడు, "ఎవరికి ఓటు వేయాలి?" అనే ప్రశ్నకు సమాధానం ఒకటే – ఇటీవలి పాలనను చూసి, ఎవరు మంచి చేశారు, ఎవరు చేయలేదు అనేది గమనించి ఓటేయాలి.

ఒకవేళ గతంలో హామీలు ఇచ్చి, ఇప్పుడు మౌనంగా ఉన్నవారికి మళ్ళీ ఓటు వేస్తే... ప్రజలే తమ భవిష్యత్తుపై అవహేళన చేస్తున్నట్టే. ఎందుకంటే ఓటు మన విశ్వాసాన్ని, ఆశలను, ఆవేశాన్ని ప్రతిబింబించాలి. రాజకీయ నాయకులు తమ మాటకు విలువ ఇస్తే తప్ప ప్రజలు వారికి విలువ ఇస్తారనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

ఈ సందర్భంలో ప్రజలకు ఒక్క సందేశం –"మాటలు వింటే కాదు – వాటి అమలు చూసి ఓటేయండి. మాటకు నమ్మకం ఉండాలి, కానీ అమలే ఓటుకు అర్హతను నిర్ణయిస్తుంది."

ఓటు వేయడం ఒక నమ్మకం కాదు. అది గత పాలనపై తీర్పు. ప్రజల చేతుల్లో గల తీర్పు అధికారాన్ని ఇస్తుందో, దండనగా మారుతుందో అనేది వారి చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది.

ఇది ఓటుతో గుణపాఠం చెప్పే కాలం!2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటల్ని నమ్మి యువత, మహిళలు, రైతులు ఆశగా ఓటు వేశారు. నిరుద్యోగ భృతి, రైతులకు గ్యారంటీ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, నిత్యావసరాల ధరల నియంత్రణ వంటి హామీలు ప్రజల జీవనోపాధిని నేరుగా ప్రభావితం చేసే అంశాలుగా నిలిచాయి. కానీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆ హామీల అమలులో కనిపించిన నిర్లక్ష్యం, అస్పష్టత, ప్రజల్లో తీవ్ర నిరాశకు దారి తీసింది. ముఖ్యంగా యువత – ఉద్యోగం ఆశించి ఓటు వేసిన వర్గం – ఇప్పుడు మోసపోయిన భావనలో ఉంది.ఇక, మహిళలకు ప్రత్యేక గౌరవం, భద్రత, ఆర్థికంగా స్వయం సమృద్ధి కలిగించే పథకాలు ప్రారంభిస్తామని చెప్పిన పార్టీ... ఇప్పటివరకు ఒక్క సంస్కరణాత్మక చర్య చేపట్టలేదు. రైతులకు భరోసా అంటూ ఇచ్చిన కార్డులు గౌరవ పత్రాల్లా మారిపోయాయి. భూమి లేదు, సాయం లేదు, వ్యవసాయ పెట్టుబడులపై మద్దతు లేదు. అటు ప్రజలకు అవసరమైన ఉచిత వైద్యం, శుభ్రమైన విద్యుత్ సరఫరా, తగ్గిన ధరలు వంటి అంశాలన్నీ మాటలకే పరిమితమయ్యాయి.

ఈ పరిస్థితుల్లో ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రజానీకం, ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒకే ముద్దుగా ప్రచారం చేసే, ప్రతి ఎన్నికకూ కొత్త ముంపు హామీలు చెప్పే పార్టీలు – నిజంగా మార్పు తేవాలనుకుంటున్నాయా? లేక వారి ప్రయోజనాల కోసమే మాటలు పలికిస్తున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానం తనతానే వెతకాలి. ప్రజాస్వామ్యంలో ఓటు అంటే కేవలం ఒక గుర్తింపే కాదు – అది తీర్పు. గత పాలనపై తీర్పు. ముందు పాలనకు మార్గదర్శకత. ఈసారి ఎన్నికల్లో ప్రజల తీర్పు వల్లే నాయకత్వం ఎంత బాధ్యతగలదిగా మారుతుందో ఆధారపడుతుంది. ఒక పార్టీ గతంలో మాట ఇచ్చి అమలు చేయకపోతే, మళ్ళీ అదే మాటలతో ఓటు అడిగినప్పుడు ప్రజలు ససేమిరా అనాల్సిన సమయం ఇది.పాలకులు మాటలతో మోసం చేయకూడదంటే, ప్రజలే ముందుగా అప్రమత్తంగా ఉండాలి. నాయకులను పని చూసి నిర్ణయించాలి. వారి పనితీరు, తీరుపై ప్రజలే నియంతలు కావాలి. అప్పుడే రాజకీయాల్లో బాధ్యత గల నాయకత్వం ఏర్పడుతుంది. వాగ్దానాలపై కాక, వాటి అమలుపై ఆధారపడి ఓటు వేయాలనే జాగృతి ప్రజల్లో బలపడాలి.ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీర్పు తెలివిగా ఉండాలి. ఓటు వేయడం ఒక మనోభావం కాదు – అది భవిష్యత్తుకు మార్గదర్శనం. ప్రజలు తీసుకునే ప్రతి ఓటు నిర్ణయం, రేపటి పాలనను ఎలా ఉండాలన్న దానికి గట్టి సంకేతంగా మారాలి. మాటలకు కాదు – పనులకు ఓటు వేయడం ఓటరుగా మన బాధ్యత.



మన్నారం నాగరాజు

## దేవేందర్ నగర్ ఫేజ్ 2 అధ్యక్షుడిగా చిన్నం గణేష్.

**- శుభాకాంక్షలు తెలిపిన జెన్న రాజు.**

**మేడిపల్లి వెలుతురు జూలై 20:**




బోడుప్పల్ కార్పొరేషన్ 13వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేజ్ 2 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం గణేష్ ఘన విజయం సాధించాడు.అదివారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటి పడగా చిన్నం గణేష్ కు 220 ఓట్లు రాగ సమీప ప్రత్యర్థికి 36 ఓట్లు పోలాయ్యాయి.ఈ మేరకు ఎన్నికల అధికారులు బైరుగొండ మల్లేష్,సీసాల సత్తయ్య,చల్లా నరసింహలు,రవి,సుధాకర్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.అనంతరం చిన్నం గణేష్ విజేతగా నిలిచినట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి దోహద పడిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పోగుల నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ 13వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు లకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## బీసీ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- పాలిటెక్నిక్ కాలేజీలో అడ్మిషన్ పొందిన బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజులు చెల్లించాలి**

**- జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**

బీసీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాలిటెక్నిక్ కాలేజీలో చదివే విద్యార్థుల ఫీజులు భారీగా పెంచారని గతంలో రూ.14,900 ఉన్న ఫీజును ఈసారి ఏకంగా రూ.39,000 వేలకు పెంచారని,బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించలేమని పెరిగిన ఫీజులను బీసీ విద్యార్థులే భరించాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం అంటే ఫీజు రీయంబర్స్మెంట్ కు తూట్లు పొడవడమేనని అన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థుల విషయానికొచ్చేసరికి సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీల



పక్షాన నిలబడి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని లింగంగౌడ్ కోరారు

## ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో ఘనంగా ఆషాడ బోనాలు..

**- హాజరైన మాజీ మేయర్ అజయ్.**

**మేడిపల్లి వెలుతురు జూలై 20:**



ఆషాడ బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ ఈస్ట్ బాలాజీహిల్స్ కాలని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహిం చారు. ఈ బోనాల జాతరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,స్థానిక మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,రాసాల వెంకటేష్ యాదవ్,చీరాల నరసింహ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,బొమ్మక్ కళ్యాణ్,బొమ్మక్ బాలయ్య,కృపాసాగర్ ముదిరాజ్,మోదుగు శేఖర్ రెడ్డి,గుర్రాల వెంకటేష్ యాదవ్,జక్కల జయరాములు,వెంకటేష్ గుప్తా,దానగళ్ళ యాదగిరి,హరినాథ్ రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్.. నాన్‌సెన్స్!



- రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్ ఉన్నప్పుడు ఆర్డినెన్స్ జారీ అసాధ్యం
- మొదట చట్టం, ఇప్పుడు ఆర్డినెన్స్ అని కాంగ్రెస్ సర్కారు మతి లేని పనులు చేస్తున్నది
- బీహార్‌లో పాట్నా కోర్టు కొట్టేసిన విఫల ప్రయోగాన్నే రేవంత్ ప్రభుత్వం చేపట్టింది
- 47 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి బిల్లులపై ఒక్కసారైనా రాష్ట్రపతిని కలిశారా?
- నిపుణుల్లేకుండా ఏకసభ్య కమిషన్‌లోనే కుట్ర
- రాజకీయ లబ్ధికి బీసీలను ఏమార్చే ఎత్తుగడ
- బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్, వెలుతురు జూలై 20:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీసీ హక్కుల ఉద్యమకారుడు, బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేస్తామంటున్న ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలబడదని తేల్చిచెప్పారు. మొదట చట్టం, ఇప్పుడు ఆర్డినెన్స్ అని చెప్పడం మతిలేని పనిగా అభివర్ణించారు. ఇందులో బీసీలకు రిజర్వేషన్లు ఎగ్గొట్టాలనే రహస్య ఎజెండా ఉన్నదని విమర్శించారు. చట్టసభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అంశాన్ని ప్రభుత్వం కోర్టుల్లోకి నెట్టి తప్పించుకోజూస్తున్నదని మండిపడ్డారు. కులగణన సర్వే, రాష్ట్రపతికి బిల్లులు, ఆర్డినెన్స్ ప్రకటన ఇలా ప్రతి దశలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా ఉన్నదని చెప్పారు. ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్ చట్టం–2018ని సవరిస్తామని చెప్పడం పచ్చి మోసమని, పీఆర్–18 యాక్ట్ సవరణ తర్వాతే ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా అమలు చేయాల్సి ఉంటుందని వివరించారు. డెడికేషన్ కమిషన్‌లో నిపుణులైన సభ్యులు లేకుండా ఏకసభ్య కమిషన్ వేశామనడంలోనే కుట్ర దాగి ఉన్నదని కుండబద్దలు కొట్టారు.

## ఆర్డినెన్స్‌తో బీసీలకు న్యాయం జరుగుతదా?

న్యాయపరంగా నిలబడే దమ్ములేని ఆర్డినెన్స్ ఇది. అది తెస్తే బీసీ బిడ్డలు కోర్టుకు పోవడం గ్యారంటీ. కోర్టుకు పోతే ఈ ఆర్డినెన్స్ చెల్లుబాటు కాదు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులను ఆర్టికల్ 31–సీ ప్రకారం రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ రాష్ట్రపతి వద్దకు పంపిన ప్రభుత్వం, మళ్లీ అవే బిల్లుల అంశాన్ని తాత్కాలిక ఆర్డినెన్స్‌గా తేవడం నాన్‌సెన్స్. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు చట్టరూపం దాల్చకుండా విఘాతం కలిగించే ప్రమాదం ఉన్నది. జూలై 10న పొద్దున అసెంబ్లీని ప్రోరోగ్ చేసి.. సాయంత్రం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్ తేవాలని నిర్ణయించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఇది దొడ్డిదారి నిర్ణయం. ఆర్టికల్ 213 ప్రకారం అత్యవసర పరిస్థితుల్లో చట్టసభల సమావేశాలకు అవకాశం లేనప్పుడు గవర్నర్ ఆర్డినెన్స్ తీసుకురావచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన మాట నిజమే. తీర్పు గౌరవించదగినదే. కానీ ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతను బట్టి, పరిస్థితులను బట్టి లార్జర్ బెంచ్‌ను ఆశ్రయించవచ్చు.. వాయిదా కోరవచ్చు. రాష్ట్రపతికి పంపిన బిల్లులు ఇంకా చట్టరూపం దాల్చలేదు. సమస్య తెగకుండా ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను నిర్ధారించటం కష్టం. కాబట్టి కొంత సమయం కోసం గౌరవ హైకోర్టు ద్విసభ్య బెంచ్‌కు వివరించవచ్చు. కానీ రేవంత్ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నమే చేయలేదు. లార్జర్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లలేదు. ప్రభుత్వం ఎందుకు లార్జర్ బెంచ్ అప్పీల్‌కు పోలేదు? వాయిదా ఎందుకు కోరలేదు? రేవంత్‌రెడ్డి బీసీ ప్రజలకు సమాధానం చెప్పాలి.

**మీరు బీసీ కమిషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడే ప్రభుత్వం కులగణన ప్రణాళిక చేసింది.. ప్రభుత్వానికి మీరేమైనా సలహాలిచ్చారా?**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 42 శాతం రిజర్వేషన్ల మీద కమిట్‌మెంట్ ఉంటే.. ఆ వర్గాల కోసమే పోరాటం చేస్తున్న మేము ఆయన వెంటే ఉండాలి కదా? కానీ బయటికి వచ్చి ఆయనను ఎందుకు ప్రశ్నించాల్సిన అవసరం వచ్చింది? మాకు సిద్ధాంతపరమైన, భావసారుప్యమైన వైరుధ్యమే తప్ప వేరే వ్యతిరేకత ఎందుకుంటుంది? 30 ఏండ్ల నుంచి చూస్తున్నారు.. మేం ఏనాడైనా సిద్ధాంత వైఖరికి భిన్నంగా ఉన్నామా? మా ఏజ్ గ్రూప్ నాయకుడు సీఎం అయ్యారని మేమంతా చాలా సంతోషపడ్డాం. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పెట్టిండు. ఎస్సీ డిక్లరేషన్ అన్నడు. ఎస్టీ డిక్లరేషన్ అంటే ఆయన సామాజిక స్పృహతో కొత్తతరం రాజకీయాలకు శ్రీకారం చుడతారని భావించాం. కానీ ఆ భ్రమలన్నీ పటాపంచలైనయి. ఆయనను చూశాక బీసీ కమిషన్ చైర్మన్‌గా నన్ను కనీసం రెన్యూవల్ చేయండి అని కూడా అడగలేదు.

అడగాలనిపించలేదు. ఆయన చెప్పేది ఒకటి.. చేసేది ఒకటి. పదవిలో ఉండి పెదవులు మూసుకొని నా జాతికి అన్యాయం చేసేకంటే జాతి పక్షాన నిలబడాలని అనుకున్న. నిరుడు ఫిబ్రవరి 4న అసెంబ్లీ ఆమోదించిన కులగణన సర్వేను రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుందని పేర్కొంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే ఏడాది మార్చి 15న 26 జీవో ఇచ్చింది. సరిగ్గా ఆరు నెలలు తిరక్క ముందే మాట మార్చుతూ ప్రణాళిక విభాగం సర్వే చేస్తుందని జీవో 18 జారీ చేసింది. ఇక్కడో విషయం చెప్పాలి. జీవో 18 విడుదలకు ముందు ప్రభుత్వం భారీ కసరత్తే చేసింది. తెలంగాణ కంటే ముందు బీహార్‌లో ఇదే తరహా ప్రయోగం జరిగింది. సాధారణ పరిపాలన శాఖకు కులగణన సర్వే బాధ్యతలు అప్పగిస్తూ బీహార్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కులగణన పూర్తి చేసింది. కానీ ఈ కులగణనను పాట్నా హైకోర్టు కొట్టేసింది. విషాదం ఏమిటంటే బీహార్ అధికారులను మన ముఖ్యమంత్రి, మంత్రులు పిలిపించి మాట్లాడారు. ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులిచ్చింది? హైకోర్టు ఎందుకు కొట్టివేసింది? తదితర అనుమానాలను బీహార్ అధికారులతో చర్చించారు. ప్రణాళిక శాఖ ద్వారా సర్వే చేయించడం న్యాయ ప్రమాణాలకు విరుద్ధం, ఇలాంటి ప్రయోగాలు కోర్టుల్లో నిలబడవని ముఖ్యమంత్రి సహా మంత్రులంతా తెలుసుకున్న తర్వాత కూడా తిరిగి అదే బీహార్ ప్రభుత్వం తరహాలో ప్రణాళిక శాఖ ద్వారా సర్వే చేయించారు. ఇప్పుడు చెప్పండి. 42 శాతం బీసీ రిజర్వేషన్ల వెనుక ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టా? లేనట్టా?

## తమిళనాడులో 50 శాతం మించి రిజర్వేషన్లు ఉన్నాయి కదా?

నిజమే.. తమిళనాడులో 50 శాతం మించి రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. తమిళనాడు చరిత్రలోకి తొంగి చూస్తే 1921 నుంచే అక్కడ బీసీ రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పడ్డ తర్వాత క్రమంగా రిజర్వేషన్లు పెంచుతూ వచ్చాయి. తమిళనాడులో కూడా 69 శాతం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో నిలిపివేసింది. తర్వాత 1982లో అంబాశంకర్ కమిషన్ వేసింది. ఈ కమిషన్‌లో 21 మంది నిపుణులైన సభ్యులను తీసుకున్నారు. గణాంకాలు, సామాజిక, రాజకీయ, విద్య, ఆర్థిక స్థితిగతులు, కులాల కట్టుబాట్లు, అవలంబిస్తున్న మతాలు, ఆచారాలు, వృత్తులు, కట్టుబాట్లు, వ్యవహారాలపై అధ్యయనం చేయడానికి సుమారు 25 కమిటీలు వేశారు. ఇంటింటికీ సర్వే చేసి 5 కోట్ల జనాభా వివరాలను సమగ్రంగా, శాస్త్రీయంగా సేకరించారు. ఈ సర్వే ఫలితాలు సమగ్రమైనవా? కావా? పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వేలు చేశారు. రెండున్నరేండ్లు అధ్యయనం కొనసాగింది. సింపోజియాలు, వర్క్‌షాపులు, సమావేశాలు నిర్వహించి స్టడీ చేశారు. కమిషన్‌తో తమిళనాడులో సామాజిక విప్లవమే వచ్చింది. బీసీలు, ఎంబీసీల వర్గీకరణ జరిగింది అప్పుడే.

## మొదటి నుంచీ మీకు ఏకసభ్య కమిషన్‌పై ఎందుకు వ్యతిరేకత?

ఏకసభ్య కమిషన్ సమర్థనీయం కాదు. ఏకసభ్య కమిషన్ వేశామనడంలోనే కుట్ర దాగి ఉన్నది. నిష్ణాతులు, నిపుణులైన సభ్యులను కమిషన్‌లో పెట్టకపోవడమే రిజర్వేషన్ల అమలును నీరుగార్చే ప్రయత్నం. నిరుడు నవంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక కమిషన్‌ను నియమిస్తూ ఉత్తుర్వులు ఇచ్చారు. కానీ ఏకసభ్య కమిషన్ వేశారు. దానికి రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర్‌రావును నియమించారు. ఆయనకు కుర్చీ కూడా లేదు. నిధుల్లేవు.. విధుల్లేవు. ఒక్కడు ఏం చేయగలడు? రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేయాలి. రాజకీయ వెనుకబాటుతనం, విద్య, ఉద్యోగ సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్ధారించాలి. తులనాత్మక అధ్యయనం జరగాలి. ఇదంతా ఒక్కడితో అవుతుందా? రేవంత్‌రెడ్డి తీసిన డాటాను డెడికేటెడ్ కమిషన్‌కు ఇస్తే అది పనికి రాదు.

ఎక్స్‌పర్ట్స్‌తో కలిసి డెడికేటెడ్ కమిషన్ ప్రతి లోకల్ బాడీకి వెళ్లి సమగ్రంగా అధ్యయనం చేసి, గణన చేయాలి. నిరూపణ చేయాలి. అప్పటికీ పలు జిల్లాలు తిరిగి వచ్చినట్టుగా నలుగురి దగ్గర వినతి పత్రాలు తీసుకున్నట్టు ఉన్నది తప్ప వర్తమాన స్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి, మేధస్సు ఉపయోగించి నివేదిక రూపొందించినట్టు లేదు. బూసాని గ్రామీణ స్థానిక సంస్థల మీద మాత్రమే నివేదిక ఇచ్చారు. మరి పట్టణ స్థానిక సంస్థల నివేదిక ఎక్కడ ఉన్నది? కమిషన్ నివేదికలో 10 శాతమా? 20 శాతమా? 50 శాతమా? ఎంతైనా సూచించనివ్వు. ముందుగా ఏదో ఒక నివేదిక ఉంటే దాని మీద ప్రభుత్వం రిజర్వేషన్లు ఎంతైనా పెంచుకోవచ్చు. మీ దగ్గర నివేదికే లేనప్పుడు దాన్ని ఆమోదించకుండా బిల్లులో మాత్రం గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పడమనేది రాజ్యాంగ ప్రక్రియలను అపహాస్యం చేయడమే.

## రేవంత్‌రెడ్డి ఇది చరిత్రాత్మక నిర్ణయమంటున్నారు? మీరేమో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదంటున్నారు?

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నట్టు మాట్లాడటం కాదు.. నిబద్ధత, చిత్తశుద్ధి లేదు అని స్పష్టంగా చెప్తున్నా. అదే ఉంటే మా ఈ పోరాటాలెందుకు? మేమెందుకు ముఖ్యమంత్రికి ఎదురు నిలబడి పోరాడుతాం? నేను ప్రతికల్లో చూస్తున్నా. సీఎం రేవంత్‌రెడ్డి 47 సార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిశారు. వారి పార్టీ అధిష్ఠాన నేతలను కలిశారు. కానీ ఒక్కసారైనా రాష్ట్రపతిని కలిసి బీసీ బిల్లు ఆమోదించాలని అడిగారా? ఒక్కసారైనా అఖిల పక్షాన్ని తీసుకొని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి ఏనాడైనా ఒత్తిడి తెచ్చాడా? చెప్పండి. బీసీల పట్ల ఆయన నిబద్ధత, చిత్తశుద్ధి ఏపాటిదో మనకు అర్థం కావటం లేదా? సీఎం గారు మాకు బేషజాలు లేవు, 42 శాతం రిజర్వేషన్లకు మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నం అంటున్నారు. నోటి మాటల ద్వారా చెప్పటమే కానీ చేతలేవి? చెప్పటమేమో ఆర్భాటం.. చేసేదేమో శూన్యంగా కనబడుతున్నది.

ఇది సరైన వైఖరా? ప్రజాపాలనకు ఉండాల్సిన లక్షణాలు ఇవా? ప్రభుత్వం వైఖరి మాటలకు చేతలకు మధ్య పొంతన లేకుండా ఉంటే ఎట్లా? మీకు చిత్తశుద్ధి ఉంటే స్వతంత్ర కమిషన్ వేసి ఎందుకు కులగణన సర్వే చేయించలేదు? ఇంత గంభీరమై సమస్యను ఏమాత్రం అనుభవం లేని ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారితో ఎలా సర్వే చేయించారు. ఒక జస్టిస్ ఈశ్వరయ్యనో.. జస్టిస్ చంద్రకుమార్‌నో.. లేకుంటే ఒక వకుళాభవరణం కృష్ణమోహన్‌రావునో.. ఒక చిరంజీవునో వేయాల్సి ఉండే. ఇలాంటి వాళ్లకు ఒక కమిట్‌మెంట్, ఒక వ్యవహారం ఉంటుంది. ఈ అంశంలో అనుభవం లేని, అవగాహన లేని వ్యక్తి భూసాని వెంకటేశ్వర్లుతో ఏక సభ్య కమిషన్ ఎందుకు వేశారు? నిపుణులతో కూడిన కమిషన్‌ను ఎందుకు వేయలేదు. సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌ను కమిషన్ సభ్యులుగా పెట్టాలి కదా.. శాస్త్రీయ అంశాలను ఎవరు రాయాలి? ఎవరో ఏదో రాస్తే సంతకం పెట్టడానికే ఏకసభ్య కమిషన్ వేశారా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒక స్వతంత్ర కమిషన్ వేసి కుల గణన సర్వే సమగ్రంగా చేయించవచ్చు కదా! అఖిలపక్షాన్ని రాష్ట్రపతి వద్దకు తీసుకు వెళ్లవచ్చు కదా?

## కులగణన ప్రక్రియలో లోపాలు ఉన్నాయంటున్నారా?

ప్రతి ప్రక్రియలో ప్రతి దశలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, ఉదాసీన వైఖరిని చాలా స్పష్టంగా వ్యక్తపరుస్తున్నది. స్వతంత్ర కమిషన్ వేయదు.. కమిషన్‌లో నిపుణులను పెట్టదు. గోపిశెట్టి నిరంజన్ చైర్మన్‌గా ముగ్గురు సభ్యులతో శాశ్వత బీసీ కమిషన్ తెలంగాణలో ఉన్న ది. విద్యా, ఉద్యోగ రంగాలకు సంబంధించిన రిజర్వేషన్ల పెంపుదలపై వారి నుంచి సలహా తీసుకోకపోవడం, శాశ్వత నివేదిక కోరకపోవడం అనేది అతిపెద్ద లోపం. ఉన్నటువంటి బీసీ కమిషన్‌ను గాలికి వదిలేసి, బూసాని వెంకటేశ్వర్‌రావుతోనే మళ్లో ఏకసభ్య కమిషన్ వేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 27న జీవో నెంబర్ 1 ఇచ్చారు. ఆయన నివేదిక ఇచ్చినట్టు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లు 4 రాసుకున్నరు. కానీ అది ఎక్కడ ఉన్నదో? దాని టీఓఆర్( టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఎమిటో ? మనకు ఈ రోజు వరకు అందుబాటులో లేదు.

ఇప్పటి వరకు బయటపెట్టలేదు. పారదర్శకత లేకపోవడానికి కారణం ఏమిటి? ఇవన్ని చూస్తున్నప్పుడు రిజర్వేషన్లను అమలు చేయకూడదనే కుట్ర దాగి ఉన్నదని అనుమానించడంలో తప్పేముంది?. అధికారిక వెబ్‌సైట్‌లో ఉత్తర్వులు ఉండాలి కదా? ఒక వ్యక్తినే రెండు సార్లు వేస్తావు. రెండు నివేదికలు తీసుకుంటావు. ఆమోదించినం అని కూడా చెప్తారు. ప్రభుత్వం ఒకసారి ఆమోదించింది అంటే అది అధికారికంగా ధృవీకరించిన నివేదిక. దీనిని పబ్లిక్ డొమైన్‌లో ప్రజలకు అందుబాటులో పెట్టాలి. కానీ ఇప్పటి ఎందుకు పెట్టలేదు? ప్రతి దశలో లోపాలు తప్ప ఏమీ లేవు. కామారెడ్డి డిక్లరేషన్‌ను ఆర్భాటంగా ప్రకటించి ఇప్పుడెందుకు ఇట్ల చేస్తున్నది?

రెండు అంశాలున్నాయి. 42 శాతం ఎట్లా ఎగ్గొట్టాలనే ఒక నిగూఢమైన రహస్య ఎజెండా ఉన్నది. రెండోది ఓటమి భయం. స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే భయం. ఒక్క కాంగ్రెస్ పార్టీ మినహా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధంగా లేకనే ఇవన్ని కృత్రిమంగా సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు సర్వేలు చేయించి తెప్పించుకుంటున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పట్టుకున్నది. అందుకే కృత్రిమ సమస్యలు సృష్టిస్తున్నది. బీసీల కోసం చాలా చేశాం కానీ.. ప్రతిపక్షాలు కోర్టులో అడ్డంపుల్లలు వేశాయని, కోర్టు కొట్టేసిందని దొడ్డిదారి సింపతి కోసం పాకులాడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. సానుభూతితో ఎన్నికల్లో గెలవాలనే రాజకీయ స్వార్థపూరిత ఆలోచన చేస్తున్నది. మేం ఎంత ప్రయత్నం చేసినా.. ఎక్కడో ఒక చోట ఇబ్బంది ఏర్పడుతున్నది. రాష్ట్రపతి బిల్లులు ఆమోదించలేదు.. ఇక్కడ హైకోర్టు కొట్టేసింది. మమ్ములను ఏం చేయమంటరు? బీసీలను ఉద్ధరిద్దామని మాకూ ఉన్నది కానీ ఇన్ని అడ్డంకులు ఉన్నయని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు తప్ప నిలబెట్టే ప్రయత్నం ఎంత మాత్రం లేదు

## తెలంగాణలో ఎలా జరిగింది?

తెలంగాణ రోల్ మోడల్ అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనకు చట్టబద్ధత ఉన్నదా? సర్వేలో ఏమైనా శాస్త్రీయత ఉన్నదా? ఇదేం లేకుండా ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మాత్రం తెలంగాణలో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కులగణన సర్వే చేశారని చెప్పుకోవడం ఆశ్చర్యం అనిపించింది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు సర్వేచేసే అధికారమే లేదు.

ప్రభుత్వం రహస్య ఎజెండాలను అమలు చేసేందుకే ఈ సర్వే ఉపయోగపడుతుంది తప్ప జాతికి ఉపయోగం లేదు. ఇలాంటి సర్వేలకు విశ్వసనీయత ఉండదని భావించే ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా వెనుకబడిన వర్గాల స్థితిగతులను ఆధ్యయనం చేసేందుకు కమిషన్, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్–1952 కింద స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. కులాల వివరాలు, జనాభా గణాంకాలు, స్థితిగతులు, జీవన విధానం, చారిత్రక అంశాలను అధ్యయనం చేయాలి. ఒక వేళ అధికారులతో కమిషన్ వేయాలనుకుంటే స్టాటిస్టికల్ డాటా కలెక్షన్ యాక్ట్–2008 ద్వారా ఏర్పాటు చేయాలి. ఇంత స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తామే సర్వే చేస్తామని నిరుడు మార్చి15న జీవో 26 జారీ చేసింది. ఆరు నెలల తర్వాత మాట మార్చింది.

## బోనాల పండుగ నగరం లోని పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మన్యబోయిన కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు



**హైదరాబాద్ వెలుతురు జూలై 20:** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరం లోని పలు ఆలయాల్లో ( కట్ట మైసమ్మ సఫిల్గుడా. రాంనగర్ నల్ల పోచమ్మ. ఉజ్జయిని మహంకాళి సికింద్రాబాద్ ) అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మన్య బోయిన కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర%శీ% లో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు. రైతుల.అధికారులు. ఉద్యోగులు. జీవితాల్లో వెలుగులు నింపాలని అమ్మ వారిని కోరారు. అభిమానం కనపరిచిన ఆలయ కమిటీ నిర్వాకులకు ధన్యవాదాలు తెలియజేశారు

## ఈనెల 23న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్



**మంచాల వెలుతురు జులై 20:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 23న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ పోస్టర్ రిలీజ్ చేసిన ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న లో ఉన్న స్కాలర్ షిఫ్ ఫీజురియంబర్స్ మెంట్ బకాయిలను మెస్ కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయలేదని దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభు త్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను బిల్లులను విడుదల చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్. చేశారు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కొండిగరి ప్రసాద్ మంచాల్ మండల్ కార్యదర్శి రామ్ చరణ్ ఉపాధ్యక్షుడు సాయిరాం బన్ని నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి.

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**





**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని బీసీ రిజర్వేషన్ విషయంలో ఎందుకు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ప్రాంత బీజేపీ యంపిలు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## బోనాల పండుగ డివిజన్ లోని వివిధ అమ్మవారి ఆలయాలలో పూజలు చేసి దర్శనం చేసుకున్న డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 20:**
ఆదివారం రోజున బోనాల పండుగ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లోని వివిధ అమ్మవారి ఆలయాలలో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పూజలు చేసి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూనియన్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, ప్రియ రాజ్, రమేష్, జైస్వాల్, సాయి, బిండియా, సుజాత, అనూష, అభిషేక్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు





# లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్..

**హైదరాబాద్ వెలుతురు జూలై 20:** లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్.. మంత్రి



పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.. గత నెల 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమై ,జూలై 1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం,13 వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు ,ఈరోజు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నాం ప్రజలంతా సుఖ సంతోషాలతో,మంచి వర్షాలతో పాడి పంటలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న హైదరాబాద్ బోనాల ఏర్పాట్ల లో రెవెన్యూ , జీహెచ్ఎంసీ, పోలీస్ ,దేవాదాయ శాఖ సమన్వయం చేసుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం హైదరాబాద్ ప్రజలు బోనాల పండగకు ఆతిధ్యం ఇచ్చారు.. అమ్మవారి కటాక్షం ,లక్ష్మి కటాక్షం ,విద్యా కటాక్షం ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి.. అమ్మవారి బోనాల సందర్భంగా శుభాకాంక్షలు



# బోరబండ లోని పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**బోరబండ వెలుతురు జూలై 20:** బోరబండ లోని పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఈరోజు బోరబండ లో అమ్మవారి బోనాలు జరుగుతున్నాయి అమ్మవారి ఆశీర్వాదంతో మంచి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని వేడుకుంటున్న ప్రజలందరినీ చల్లగా చూడు తల్లి అని వివిధ ఉపాధి అవకాశాల కోసం లక్షలాది గా ఇక్కడ జీవిస్తున్నారు.. అందరినీ చల్లగా చూడాలి గత నెల 26 న గోల్కొండ బోనాలతో ఆషాఢ మాసంలో తొలి బోనం ప్రారంభమై ,జూలై 1 న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కళ్యాణం ,ఈనెల 13 వ తేదీన శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు ,ఈరోజు లాల్ దర్వాజా సింవాహిని బోనాలు తో పాటు నగర వ్యాప్తంగా అమ్మవారి బోనాలు జరుగుతున్నాయి.. అమ్మవారి బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేశాం నగరంలో ఎక్కడ చూసినా బోనం ఎత్తుకున్న సందడి కనిపిస్తుంది నగరంలో ప్రజలంతా ఉత్సాహంగా బోనాల పండుగ జరుపుకుంటున్నారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని సమస్యల పరిష్కారం కావాలంటే మీ ఆశీర్వాదం ఉండాలి..




మీర్ ఆలంమండి లోని మహంకాళేశ్వరాలయం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

# చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**చార్మినార్ వెలుతురు జూలై 20:** చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత వారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాలు విజయవంతంగా ముగిశాయి బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం ఘనంగా జరిగింది..ఈ రోజు రెండు జంట నగరాలలోని చాలా ఆలయాల్లో బోనాలు జరుగుతున్నాయి.. భాగ్యలక్ష్మీ అమ్మవారి రాష్ట్ర ప్రజలకు శక్తిని ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్న.. ప్రమాదాలు జరగకుండా అమ్మవారి ఆశీస్సులు ఉండాలి.. నగరంలోని బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నాం.. ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు...




చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

# 28వ డివిజన్ అశోక్ నగర్ లో ఆషాడ మాసం బోనాల సందడి

**కరీంనగర్ వెలుతురు జూలై 20:** ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా 28 డివిజన్ అశోక్ నగర్ లో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారికి పెద్ద ఎత్తున బోనం సమర్పించారు. అలాగే మహిళా సమైక్యల సభ్యులందరూ కలిసి కన్యకా పరమేశ్వరి గుడిలో మెహందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాలతో, మెహేంది ప్రోగ్రాం తో అశోక్ నగర్ లో ఆషాడ మాస సందడి వాతావరణం తో కలకల్లాడింది. బోనాల కార్యక్రమంలో 28వ డివిజన్ అశోక్ నగర్ మహిళలు, ప్రజలతో పాటు మహేంది కార్యక్రమంలో మహిళా గ్రూప్ సభ్యులు కలికోట.భాగ్యలక్ష్మి నగబోతు లక్ష్మి. ముని లక్ష్మీ శ్రీదేవి వనజ లక్ష్మి కొమరవెల్లి రమ .ఫాతిమా,గొట్టిముకుల ఉమారాణి, గొట్టిముకుల జమున కడార్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.







## లక్ష్మీ సాయి మిడోస్ లో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

- దర్శించుకున్న కాట శ్రీనివాస్ గౌడ్



**అమీన్‌పూర్ వెలుతురు జూలై 20:**
ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి మిడోస్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి హారతులు అందించి, ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు.

## రామచంద్రపురంలో ఘనంగా ఆషాఢ మాసం బోనాలు

- ఉత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రపురం వెలుతురు జూలై 20:**



ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని రామచంద్రపురం ప్రాంతంలో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక మహిళలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై, శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇతర దేవాలయాలను కూడా సందర్శించి అమ్మవార్లకు హారతులు సమర్పించారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ బోనాల పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, శాంతియుతంగా, సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

## శ్రీవాణి నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవం

**- కాట శ్రీనివాస్ గౌడ్‌కు ఘన స్వాగతం - ప్రత్యేక పూజలతో అమ్మవారి దర్శనం**



**అమీన్పూర్ వెలుతురు జూలై 20:**



ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాట శ్రీనన్న ని స్థానికులు ఘనంగా స్వాగతించి, సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి యొక్క ప్రతీక అని అన్నారు. భక్తుల ఆకాంక్షలు తల్లి తీర్చి, సమాజానికి శాంతి, సౌభాగ్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ.....

**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం బోనాల పండుగ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో మహిళలు బోనాలు



ఊరేగింపుగా తీసుకొని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పోచమ్మ మందిరానికి తీసుకువచ్చారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ, శాంతినగర్ కాలనీ వాసులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమానికి జహీరాబాద్ ప్రాంత వాసులే కాకుండా చుట్టుపక ప్రాంత ప్రజలు కూడా భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు వివిధ ప్రాంతాల చెందిన భక్తులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఈ నెల 25న పుష్యమి నక్షత్రం రోజున చిన్నారులకు స్వర్ణమృత ప్రశన

## శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**తూప్రాన్, వెలుతురు జులై, 20:**







తూప్రాన్ పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయం వెనుక ఉన్న శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ కార్యా లయంలో పుష్యమి నక్షత్రం రోజున అనగా ఈ నెల 25న శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చిన్నారులకు స్వర్ణమృత ప్రశన కార్యక్రమం శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వైస్ చైర్మన్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుంచి 16 ఏళ్ల లోపు చిన్నారులు స్వర్ణఅమృతం ను ప్రతి నేల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చిన్నారులకు స్వర్ణమృత బిందువులు వేయించాలని సూచించారు. ఈ స్వర్ణామృతం వేయడం వల్ల భవిష్యత్తులో కలిగే ఉపయోగాలు, లాభాలు వివరించారు. స్వర్ణామృత ప్రాశన వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి, స్మరణ శక్తి, గ్రహణ శక్తి మరియు జ్ఞాపకశక్తిని పెంచుతుంది. మేధాశక్తిని, సమగ్రమైన శరీర కాంతిని, బలాన్ని పెంపొందించుతుంది. శారీరక మానసిక ఎదుగుదలకు సహాయ పడుతుంది. గ్రహ బాధలను తొలగించి శుభములనే కలుగజేయును. ఇది ఉప యోగించిన ఆరు మాసాలలోనే మేధావిగా అన్ని పనులలో మెప్పును పొందుదురు. హైపర్ ఆక్టివ్, ఆటీజమ్, నత్తి (మాటలు సరిగా రారపోవడం) మెదడు సరిగా ఎదగక పోవడం వంటి వాటిలో సమర్ధవంతంగా పని చేస్తుందని తెలిపారు. ఇట్టి సువర్ణావకాశం ను ప్రతి ఒక్కరు వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో పాటు జ్ఞాన మేధా సంపత్తిని నీ పెంపొందించుకోవాలని సూచించారు. స్వర్ణామృత ప్రశన అనేది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఆయుర్వేదంలో ఉపయోగించే ఒక చికిత్స. దీనిని స్వర్ణ ప్రశన లేదా సువర్ణప్రశన అని కూడా పిలుస్తారు. ఈ చికిత్సలో, పిల్లలకు బంగారు రేణువులను కలిపిన ద్రావణాన్ని ఇస్తారు. ఇది పిల్లల పెరుగుదలకు, జ్ఞాపకశక్తికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. స్వర్ణామృత ప్రశన అనేది బంగారం యొక్క బిందువులు.

ఆయుర్వేదంలో, బంగారం ఒక ఔషధంగా పరిగణించబడుతుంది మరియు ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయ పడుతుంది అని నమ్ముతారు. స్వర్ణామృత ప్రశన 0 నుండి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇవ్వవచ్చు. స్వర్ణామృత ప్రశన తీసుకోవడం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి మెరుగు పడుతుంది, జ్ఞాపకశక్తి పెరుగుతుంది, తెలివితేటలు పెరుగుతాయి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది మరియు పిల్లల పెరుగుదల మరియు అభివృద్ధికి సహాయపడుతుంది. పుష్య నక్షత్రం రోజున ఈ చికిత్స చేయడం చాలా శుభ ప్రదంగా పరిగణించబడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో స్వర్ణామృత ప్రశన తీసుకోవడం మంచిది. స్వర్ణా మృత ప్రశన ఆయుర్వేద మందుల షాపులలో లేదా ఆయుర్వేద వైద్యుల దగ్గర లభిస్తుంది. జుట్టు, చర్మం, పిల్లల అభివృద్ధికి:
స్వర్ణామృత ప్రశన జుట్టు, చర్మం ఆరోగ్యానికి, పిల్లల అభివృద్ధికి కూడా ఉప యోగపడుతుందని తెలిపారు.

# ఉన్నత జీవితం వదిలి... ఆధ్యాత్మిక వైపు

**- మానవసేవే పరమోధర్మం**

**- 20 ఏళ్లుగా దత్తగిరి ఆశ్రమానికి సేవ**

**- గురుసేవ నా అదృష్టం - నందిని శ్రీ గిరిమాత**

**జహీరాబాద్ వెలుతురు జులై 20:**

*ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, ఆధ్యాత్మిక చైతన్యం, మానవతా సేవల కోసం పేరుగాంచింది. ఆశ్రమంలో గురుసేవకులుగా జీవితాన్ని అంకితమిచ్చినవారిలో నందిని శ్రీగిరి మాత ఒక్కరు. మానవసేవే పరమోధర్మం అనే ఆదర్శంతో జీవించడమే నిజమైన సన్యాసమని నిరూపిస్తూ, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆమె జీవితం పై ప్రత్యేక కథనం:*




సంగారెడ్డి పట్టణానికి చెందిన కొమ్మ రాజమణి, రాములు దంపతులకు చెందిన రెండవ సంతానం కొమ్మ పుణ్యవతి



విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితంలోను అత్యుత్తమ స్థాయిలో నిలిచారు. ఆధ్యాత్మికత పట్ల ఉన్న అసమానమైన ఆకర్షణతో గత 20 సంవత్సరాలుగా ఆశ్రమంలో సేవలందిస్తూ జీవితాన్ని ముందుకు సాగిస్తున్నారు.

### విద్య, ఉద్యోగ జీవితం నుంచి సన్యాస దిశగా:


1996–2000 మధ్య విజయవాడలో డిప్లొమా, అనంతరం 2000–2004లో జేఎన్‌టీయూ నుంచి ఈసీఈ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీడీఎల్ లో ఉన్నత ఉద్యోగం కొన్నాళ్లపాటు చేపట్టారు. ఆ తర్వాత ఆధ్యాత్మిక మార్గమే లక్ష్యంగా పెట్టుకొని నందిని శ్రీగిరి మాత 2006లో బీడీఎల్లో ఉద్యోగాన్ని రాజీనామా చేసి శ్రీ దత్తగిరి ఆశ్రమానికి వచ్చారు. అక్కడి నుంచి గురుసేవను జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు.

### శ్రద్ధ, సేవతో గురు దిక్ష:

ఆధ్యాత్మిక సేవల పట్ల వారి శ్రద్ధను గుర్తించిన ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ అవధూత గిరి మహారాజ్, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆశీస్సులతో 2018 శ్రావణ మాసంలో నందిని శ్రీ గిరి మాతగా పూర్తిస్థాయి కాషాయవస్త్రాలు, రుద్రాక్ష మాలలు ధరించి సన్యాస దీక్ష తీసుకున్నారు. ఆశ్రమంలో నిర్వహించే వైదిక విద్యా ప్రాచుర్యం, ఉచిత వైద్య శిబిరాలు, ప్రవచనాలు, భజన కీర్తనలు, ఆధ్యాత్మికం వైపు మళ్ళించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. గురు పౌర్ణమి, దత్త జయంతి, పాదయాత్ర పల్లకి సేవ, ప్రతి నెల 1, లక్ష జప యజ్ఞం, విశ్వ మానవ ధర్మ ప్రచారం సభలు,నూతన ఆలయాల నిర్మాణం, భక్తులకు ఆధ్యాత్మిక చింతన వంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన ముద్ర వేస్తున్నారు.

### గురువుల అడుగుజాడల్లో నడవడమే నా ధ్యేయం

**- నందిని శ్రీగిరి మాత**



దత్తగిరి ఆశ్రమం నాకు దైవ ఆశీర్వాదంగా లభించింది. ఏడవ తరగతి నుంచే ఆశ్రమంతో నా అనుబంధం మొదలైంది. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ ఉండడం వల్లనే సంసార జీవితంలోకి వెళ్లలేదు. గురువుల ఆశీర్వాదంతో ఆశ్రమ బాధ్యతలన్నీ నిర్వహిస్తూ, ఆశ్రమాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాను. అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ల ఆశయాలను నెరవేర్చడమే నా ధ్యేయం అన్నారు.

## ప్రజాస్వామ్యంలో దేశానికి నాలుగవ స్తంభమే జర్నలిజం

**- ప్రజా సమస్యలను పరిష్కరించెందుకు పెద్దపీట వేసే వార్తలు రాయాలి...**

**- మాజీ కౌన్సిలర్ రత్నం...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 20:**
ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అటు ప్రజలకు ఇటు అధికారుల మధ్య వారదులుగా నిలుస్తూ ముందుకు వెళ్లాలని, ప్రజాస్వామ్య దేశంలో జర్నలిజం అంటే నాలగవ ములస్తంభం అని, విలువలతో కూడిన జర్నలిజాన్ని కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కరం కోసం ఎప్పటికప్పుడు జర్నలిస్టులు ప్రయత్నించాలని కృష్ణపుర్ నివాసి, బొల్లారం మాజీ కౌన్సిలర్ రత్నం అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబడ్డ నాడు నేడు పత్రిక రిపోర్టర్, ఝరసంగం మండలంలోని మచ్నూర్ గ్రామానికి చెందిన ఏర్పుల దేవపుత్ర ను మాజీ ఎంపిటిసి, కౌన్సిలర్ బొల్లారం రత్నం పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రత్నం మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కరం కోసం కలం ద్వారా గట్టిగా ప్రభుత్వానికి వాణిని వినిపించినప్పుడే సిసలైన సంతృప్తి ఉంటుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠకుల అభిప్రాయాలను జోడించి సమస్యలను ప్రస్తావించినప్పుడే దినపత్రిక కు ఆదరణ పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ అశోక్, ఈదుల్ పల్లి రమేష్, గినియర్ పల్లి సన్నీ, జాడిమల్కాపూర్ రాజు, జైపాల్, జమీర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి..)

## బీజేపీ హైకమాండ్ చెబితే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తా



పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. బీజేపీ పెద్దల నిర్ణయాన్ని పాటిస్తానని తెలిపారు. ఇవాళ బోనాల సందర్భంగా నగరంలోని సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాజాసింగ్, అనంతరం మీడియాతో మాట్లాడారు. గోషామహల్ అంటే బీజేపీ అడ్డా అని, ఇక్కడ ఉప ఎన్నిక వచ్చినా తనకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. ఎవరు పోటీ చేసినా తానేమీ బాధపడనని స్పష్టం చేశారు. అంతేగాకుండా, తాను ఏ పార్టీలోకి వెళ్లనని అన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల (ఇ/మీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, జాడి పోచయ్య లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పనులలో అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తాం

- గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20**

ప్రభుత్వ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఎలాంటి అవినీతికి చోటు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించి అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ఎలాంటి అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక మార్గాల ద్వారా ఆర్థిక స్వావలంబన పొందే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి రుణ సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు సకాలంలో అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి రాష్ట్రమంతా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల



లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి మండల కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నుండి 5 నూతన బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగిందని, చెన్నూరు పట్టణంలో ఆర్ టి సి బస్ డిపో కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామని తెలిపారు. సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నూతనంగా నిర్మించడంతో పాటు గత ఆరోగ్య కేంద్రాలలో వసతులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. 18 నెలల కాలంలో సుమారు 500 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మూడు నెలల సన్న బియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో సుమారుగా 8 వేల నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇటీవల దండేపల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు చెల్లించిన బిల్లులలో స్వయం సహాయక సంఘాలకు 3 మూడు శాతం కమిషన్ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించి ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహిళల కోసం నిర్మించ తలపెట్టిన మహిళా భవన్ కొరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, పనులు చేపట్టి కొనసాగించడం జరుగుతుందని, దసరా పండుగ వరకు భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలకు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను చేరుతున్నారని తెలిపారు. మహిళలకు కల్పించిన అవకాశాలను మెరుగు పరుచుకుని ముందుకు సాగితే మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం సుమారు 256 స్వయం సహాయక మహిళా సంఘాలకు 25 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాల చెక్కులను అర్హులైన మహిళలకు అందించారు. చెన్నూర్, కోటపల్లి, భీమారం మండలాలలో నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకమునకు ఎ స్సీ విద్యార్థుల నుంచి దరఖాసుల స్వీకరణ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20**

2025-2026 సంవత్సరమునకు గాను తెలంగాణా ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందినా విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అ అంధించుటకు నిర్ణయించడమైనది. యు.యస్.ఎ, యు.కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాజువేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంచిర్యాల కోరియున్నారు. కావున చదువుకోవలసిన విద్యార్థులు ?:19-07-2025 నుండి :31-08-2025 వరకు www.telangana.epass.cgg.gov.in 35 5 మరియు ఎంపికైన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు మంజూరు చేస్తామని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగాలరని తెలియజేసినారు. అభ్యర్థుల అర్హతలు:- (1) మంచిర్యాల జిల్లాకి చెందిన ఎ స్సీ కులమునకు చెందినవారై ఉండాలి. (2) సంవత్సర ఆదాయము 5.00 లక్షలకు మించ కుండ ఉండాలి. (3) పి.జి చదవడానికి గ్రాజువేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలి.(4) TOEFL/IELTS/GRE/GMAT ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలి. (5) పాస్ పోర్ట్ మరియు విసా కలిగి ఉండాలి. (6) విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలి. (7) ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకమునకు అర్హులు.

## ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి.

- వామపక్ష విద్యార్థి సంఘాల విజ్ఞప్తి.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20**



విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఈనెల 23 బుధవారం నాడు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక మార్క్స్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, సర్కార్, రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగా, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండా, విద్యాశాఖ కు మంత్రిని నియమించకుండా, విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ, పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అమలుకు వీలు కానీ హామీలను ఇచ్చి, ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక పాలన కొనసాగుతుందనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్, నిధులను విడుదల చేయాలని, విద్యారంగంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఫీజు నియంత్రణ చట్టం తీసుకొచ్చి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు పి,సికిందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్, ఏఐఎఫ్డిఎస్ పి, వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా నాయకులు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో క్రికెట్ స్టేడియం... సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యేలు

**వరంగల్ జూలై 20 వెలుతురు :**

వరంగల్ జిల్లాలో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజల శాంతి, ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి

రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద









**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20**

ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో, నస్పూర్ మండలం సి.సి.సి. కార్నర్ లోని శ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర, మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగలో పాల్గొనగా వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించగా రాష్ట్ర మంత్రి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ భూమి పరంపరగా శక్తి స్వరూపమైన గ్రామదేవతల ఆరాధనలో ముందుంటుందని తెలిపారు. ఇలాంటి జాతరలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల నమ్మకానికి విలువ ఇస్తామని, ఇలాంటి వేడుకల ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని తెలిపారు. దేవతామూర్తుల ఆరాధనతో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యల వివరాలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బొక్కలగుట్ట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమస్యలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లను ప్రారంభించడం జరిగిందని, మిగతా 3 సబ్ స్టేషన్ల కొరకు స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతు భరోసా పథకం రెండో భాగంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు జూన్, జులై, ఆగస్టు 3 సంబంధించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పిస్తూ ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ అనేక వ్యాపారాలలో అవదర్శం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.